క్లుప్తంగా

సాఫ్ట్ బాల్ క్రీడాకారిణులకు శిక్షణ



క్రోసూరు: సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సాఫ్ట్ బాల్ కోచింగ్ క్యాంపులో అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ క్రీడాకారిణి వంటిపులి యమాని కోచింగ్ ఇవ్వనున్నట్లు పాఠశాల ప్రిన్స్‌పల్ సిస్టర్ మేరీ రజిత శుక్రవారం తెలిపారు. తమ పాఠశాల నుంచి జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మక్కెన వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



అచ్చంపేట: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో స్నేహ హస్తాలు ఫౌండేషన్ ప్రతినిధులు 3, 4, 5 తరగతుల విద్యార్థులకు శుక్రవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలను ఫౌండేషన్ ద్వారా ఇవ్వడం అభినందనీయమని హెచ్ఎం చిగురుపాటి కళ్యాణి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంబాల వీరబాబు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, సంసోను, పాపిరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు పండ్లు పంపిణీ




క్రోసూరు: వైద్య ఆరోగ్యశాఖలో వివిధ హోదాల్లో 33 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసుకున్న ఆరోగ్యవిస్తరణాధికారి శిఖా శ్యాంసన్ శుక్రవారం క్రోసూరు ఎస్టీ కాలనీలో పేదలకు పండ్లు, కాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్యాం మిత్ర మండలి ఆధ్వర్యంలో శ్యాంసన్‌ను ఘనంగా సత్కరించారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రమాదేవీ, డాక్టర్ సిరిచందన, డాక్టర్ సాద్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పెదకూరపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల తనిఖీ



పెదకూరపాడు: పెదకూరపాడులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో కేంద్ర ఏజీ కార్యాలయ సిబ్బంది శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. సీనియర్ ఆడిట్ అధికారి రవిచంద్ర, సహాయ ఆడిట్ అధికారి సోమేశ్వరరావు బృందం పాఠ్య పుస్తకాల ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, పాఠశాల సంస్థాగత ప్రణాళిక, తరగతి, సబ్జెక్టు వారి బోధన స్థితిగతులను ఆరా తీశారు. విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తరగతి గది ఆధారిత అభ్యాసన అంచనాలు, నిర్మాణాత్మక పరీక్ష పత్రాలు పరిశీలించారు. పాఠశాలకు విడుదలైన నిధులు, తల్లిదండ్రుల కమిటీ తీర్మానాలు, జగనన్న గోరుముద్దలో భాగంగా అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. గుడ్లు, చిక్కీల నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసి.. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను అభినందించారు. బృందం వెంట ఎంఈఓ ప్రసాదరావు, హెచ్ఎం రమణ, తదితరులు ఉన్నారు.

9లోపు ఈకేవైసీ చేయించుకోవాలి



సత్తెనపల్లి: ఖరీఫ్ సీజన్‌లో మిరప, పత్తి, వరి సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ నెల 9వ తేదీలోపు ఈ-కేవైసీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి చెప్పారు. మండలంలోని పాకాలపాడు గ్రామ రైతుభరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. పంట నమోదు చేసిన రైతుల వివరాలు సోషల్ ఆడిట్ కోసం ప్రతి గ్రామ సచివాలయంలో 10 నుంచి 15వ తేదీ వరకు ప్రదర్శించటం జరుగుతుందన్నారు. పంట నమోదులో ఏమైనా సమస్యలుంటే.. ఈ నెల 18 నుంచి 19వ తేదీ వరకు గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఆఖరి పబ్లికేషన్ 20న గ్రామ సచివాలయం నందు ప్రదర్శించబడుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఇన్‌చార్జ్ ఏడీఏ శ్రీధర్‌రెడ్డి, పాకాలపాడు వీహెచ్ఏ తస్లీమా, వీఏఏ జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా..జగనన్న ఆరోగ్య సురక్ష

జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్



మాదలలో వైద్య సేవలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పీసపాడులో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సిరి చందన



పెదకూరపాడులో సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

ముప్పాళ్ల: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదల ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. మండలంలోని మాదల గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు చేసిందన్నారు. ప్రతీ ఒక్కరికి మెరుగైన వైద్య పరీక్షలతో పాటుగా..వారి ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు ఎంజీఎం రామలింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దారు భవానిశంకర్, ఎంపీడీవో పుట్టారెడ్డి, వైద్యులు జయకృష్ణ, శ్రీనివాస్, నవ్య, ప్రసన్నకుమార్, ఉప సర్పంచ్ సైదా, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు తదితులు పాల్గొన్నారు.

పీసపాడులో 250 మందికి వైద్య పరీక్షలు

పీసపాడు(క్రోసూరు): మండలంలోని పీసపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు ఉచితంగా అందజేశారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గపూర్ ప్రారంభించారు. వైద్యులు డాక్టర్ బాల అంకమ్మబాయి, డాక్టర్ అక్షయ, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ రమాదేవీ, డాక్టర్ సిరిచందన, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కోట నెమలిపురిలో 447 మందికి వైద్య పరీక్షలు

రాజుపాలెం: మండలంలోని కోటనెమలిపురి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సునీత సందర్శించారు. డాక్టర్ రవితేజ, డాక్టర్ సుష్మ, డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ కిషోర్ 447 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అందులో 386 మందికి బీపీ, షుగర్, 120 మందికి కళ్ల పరీక్షలు నిర్వహించారు. త్వరలో కళ్లజోళ్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు దొంతిరెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే..

పెదకూరపాడు: మండలంలోని 20 గ్రామాల్లో వైద్య సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సర్వే చేస్తున్నారు. సాధారణ వ్యాధులతో పాటు సీజనల్, దీర్ఘకాలిక వ్యాధులను గుర్తిస్తున్నారు. డాక్టర్ సుంకర ప్రియాంక సర్వేను శనివారం పర్యవేక్షించారు. సూపర్‌వైజర్ వినయ్, దిలీఫ్, శ్రీనివాసరావు ఉన్నారు.

రూపెనగుంట్లలో 445 మందికి వైద్య పరీక్షలు

రాజుపాలెం(నకరికల్లు): మండలంలోని రూపెనగుంట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. వైద్యాధికారులు సాయిలక్ష్మి, చంద్రశేఖర్, పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ నాగలక్ష్మి 445 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అందులో 350 మందికి బీపీ, షుగర్, 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్ శిబిరాన్ని పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంపూర్ణ ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

అమరావతి: ఎండ్రాయి సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ మేకల హనుమంతరావు ప్రారంభించారు. అత్తలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి శివరత్నకుమార్ మాట్లాడు తూ వైద్యులు సుమ, హరిబాబు, తేజశ్వినీ, మౌనిక 352 మంది రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయుడు రాంబాబు, చావపాడు సర్పంచ్ చిలకా ఆనందరావు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, ఎంపీటీసీ డి.సాంబశివరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు చిలకా సాంబయ్య పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం.. ప్రభుత్వ లక్ష్యం

అచ్చంపేట:మండలంలోని పెదపాలెంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 478మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 120మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 22మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హస్పిటల్స్‌కి రిఫర్ చేశారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ఎం.ఇన్నారావు, డాక్టర్ రాంబాబు, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ సుమిత్ర, డాక్టర్ రాజేష్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.శివసుబ్రమణ్యం, ఆరోగ్య విస్తరణాధికారి పి.వెంకట్రావు, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్,వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సత్తెనపల్లి: ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేలా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పనిచేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో మంత్రి పాల్గొని, మాట్లాడుతూ ప్రతి శిబిరంలో ఇద్దరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌లతో పాటుగా గైనిక్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాలిటీ వైద్యులు కలిపి మొత్తం నలుగురు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ప్రతి క్యాంపులో 14 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంటాయన్నారు. మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఇన్ని వైద్య శిబిరాలను నిర్వహించింది లేదని, స్పెషలిస్ట్ వైద్యులు గడప వద్దకే రావటం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కరరెడ్డి, ఎంపీటీసీ ధనలక్ష్మీ, ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ సురేష్‌నాయక్, గండ్లూరు సర్పంచ్ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

298 మందికి వైద్య సేవలు

బెల్లంకొండ: గ్రామాలలో ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం ధ్యేయమని ఎంపీడీవో బి.వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కందిపాడు గ్రామంలో ×జగనన్న ఆరోగ్య సురక్ష® వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 298 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు కోటేశ్వరరావు పేర్కొన్నారు. జనరల్ విభాగంలో 131 మందికి, కంటి వైద్య సేవలు 111, గర్భిణులకు 21, ప్రసూతి వైద్య సేవలు 10 మందికి వైద్య సేవలు అందించామన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలోఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డా.రాజమోహన్‌రెడ్డి, స్త్రీ ప్రసూతి వైద్యులు సందీపినీ, జనరల్ ఫీజిషియన్ డా.సాయికృష్ణ, వైద్య సేవలు అందించారు.



కందిపాడు గ్రామంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు



భీమవరంలో ఆరోగ్య సురక్ష కిట్టును అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు



పెదపాలెంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



ఎండ్రాయిలో రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి

చంద్రబాబుది దోపిడీ ప్రభుత్వం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు



కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: దోపిడీ చేసి, జన్మభూమి కమిటీల ద్వారా ప్రజలను దోచుకున్న ప్రభుత్వం చంద్రబాబుదని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని 75 త్యాళ్లూరు గ్రామంలో మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమం పథకాలను వివరించి, కరపత్రాలు అందజేశారు. స్థానికులు తెలిపిన పలు సమస్యలను ఆయన అధికారులకు చెప్పి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ సంక్షేమం అంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో అబ్బూరు

'గడప గడపకు'కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



వృద్ధురాలికి సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: అబ్బూరు గ్రామ ప్రజల బ్యాంకు ఖాతాలకు రూ.15.04 కోట్ల నగదు సంక్షేమ పథకాల ద్వారా జమ అయ్యిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. మూడు రోజులుగా మంత్రి గ్రామంలో 798 గృహాలను సందర్శించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ లబ్ధి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల ద్వారా గ్రామానికి రూ.11.89 కోట్ల సంక్షేమ సాయం, రూ.3.15 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని ఆయన వివరించారు. నాడు- నేడు పథకం మొదటి విడతలో స్కూల్ అభివృద్ధికి రూ. 25.21లక్షలు, 2వ విడతలో రూ.1.80 కోట్లు, 14 ఆర్థిక సంఘం నిధులు డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 28 లక్షలు, గ్రామంలో ఉపాధి హామీ ద్వారా గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ వంటి శాశ్వత భవనాలకు రూ. 82.6 లక్షలు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో మంత్రి అంబటి రాంబాబుకు గ్రామస్తులు సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, సర్పంచ్ గొలదారి అన్నపూర్ణమ్మ, ఎంపీటీసీ మానుకొండ అలేఖ్య, ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దారు సురేష్ నాయక్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో 96 పనులు



మాట్లాడుతున్న ఎన్ఆర్ఈజీఎస్ జేఈ రమణమూర్తి

అచ్చంపేట: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వలసల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో 96 రకాల పనులు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు ఉపాధి హామీ పథకం జేఈ బి.రమణమూర్తి చెప్పారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో పి.శివసుబ్రమణ్యం మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరంలో గ్రామస్తులకు పలు రకాల పనులను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. వాటిని వినియోగించుకోవాలన్నారు. ఏపీవో నాగ శ్రీనివాస్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామాలలో ఏ విధమైన పనులు చేపట్టాలి, వాటిని ఏ విధంగా ఎంపిక చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



రెవిన్యూ సిబ్బందికి సూచనలు ఇస్తున్న జేసీ శ్యామ్ ప్రసాద్

బెల్లంకొండ: జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన భూముల రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని మాచాయపాలెం గ్రామంలో రీ- సర్వేపై రెవెన్యూ సిబ్బంది సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ వన్నాయపాలెం, పాపాయపాలెం, మాచాయపాలెం గ్రామాలకు ఓఆర్ఐ మ్యాప్ రావడం జరిగిందన్నారు. కొద్ది రోజులలో ఈ మూడు గ్రామాలలో ముందుగా రీ సర్వే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రీ సర్వేపై ముందుగా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి, రైతులను సంసిద్ధం చేయాలన్నారు. ఈ రీ-సర్వేలో భూ సరిహద్దు, హక్కు పత్రాలు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని, రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. మాచాయపాలెం గ్రామంలో పలువురు రైతుల భూములను పరిశీలించి, రెవెన్యూ సిబ్బందికి జేసీ శ్యామ్ ప్రసాద్ పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దారు నిర్మల, మండల సర్వేయర్ వీరయ్య, వివిధ గ్రామాల వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

రీ-సర్వే ప్రక్రియ పరిశీలన

సత్తెనపల్లి: జగనన్న భూసర్వే-భూరక్ష పథకంలో భాగంగా జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాదు శుక్రవారం పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయంలో రీసర్వే వెక్టరైజేషన్ పై జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. సత్తెనపల్లి ఆర్డీవో రాజకుమారి, తహసీల్దార్ సురేష్‌నాయక్, సర్వేయర్, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా స్కూల్ గేమ్స్ ఎంపికలు



ముప్పాళ్ల జెడ్పీ హై స్కూల్ విద్యార్థినులు

ముప్పాళ్ల: స్కూల్ గేమ్స్ మండల స్థాయి క్రీడా ఎంపికలు శుక్రవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించారు. పోటీలలో భాగంగా అండర్-17 బాలుర కబడ్డీలో మాదల జెడ్పీ హైస్కూల్ ప్రథమం, ముప్పాళ్ల జెడ్పీ హైస్కూల్ ద్వితీయం, ఖోఖో, టెన్నికాయిట్‌లో నార్నెపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అలాగే అండర్-17 బాలికల కబడ్డీలో మాదల జెడ్పీ హైస్కూల్, ఖోఖోలో ముప్పాళ్ల జెడ్పీ హైస్కూల్, త్రోబాల్, బాల్ బాడ్మింటన్ మాదల జెడ్పీ హైస్కూల్, టెన్నికాయిట్ బొల్లవరం జెడ్పీ హైస్కూల్ జట్టు విజయాలు సాధించాయి. బాలుర అండర్-14 వాలీబాల్, కబడ్డీ పోటీలలో ముప్పాళ్ల జెడ్పీ హైస్కూల్, టెన్నికాయిట్. ఖోఖోలో నార్నెపాడు గెలుపొందాయి. అండర్-14 బాలికల త్రోబాల్, బాల్ బాడ్మింటన్‌లో మాదల, టెన్నికాయిట్‌లో నార్నెపాడు జట్లు విజయం సాధించాయి. అలాగే అథ్లెటిక్స్‌లో ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయని నాగశ్రీ, వైఎస్సార్ సీపీ నాయకులు మారూరి రామలింగారెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తిలో అంతర్లీన శక్తి ఒకటి దాగి ఉంటుంది

యడ్లపాడు: ప్రతి విద్యార్థిలోనూ అంతర్లీనంగా ఏదో తెలియని గొప్పశక్తి దాగి ఉంటుందని, దాని ని గుర్తించి వెలికి తీసిన వారు జీవితంలో ఉన్నతస్థానాన్ని చేరుకుంటారని మనోవిజ్ఞానవేత్త సుగంధరావు చెప్పారు. మండలంలోని లింగారావుపాలెం జెడ్పీహైస్కూల్‌లో శుక్రవారం పదో తర గతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, విద్యాభ్యాసంపై మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్య పఠనంతో పాటు యోగ, ధ్యానం తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ రామిరెడ్డి, డి రామాంజనేయులు, టి విజయ్‌శ్యామ్యూల్ పాల్గొన్నారు.

రేపు పల్నాడు కవితోత్సవం

నరసరావుపేట ఈస్ట్: అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 8వ తేదీ ఆదివారం పల్నాడు కవితోత్సవం పేరుతో శతాధిక కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కళావేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండాల రాకేష్ శుక్రవారం తెలిపారు. రామిరెడ్డిపేటలోని డాక్టర్ రాధా సుందర కళ్యాణ మండపం వేదికపై జరగనున్న కవితోత్సవానికి కవులు హాజరవుతారని వివరించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వందలాది మంది కవులు ఈ ఉత్సవంలో పాల్గొని సాహిత్యగోష్ఠి జరుపుతారని వివరించారు.

రాయితీపై మినుములు పంపిణీ

రాజుపాలెం(నకరికల్లు): రైతులకు రాయితీ మినుములను వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్ రైతులకు శుక్రవారం పంపిణీ చేశారు. కిలో మినుములు రూ.117.50లు ఉండగా.. రాయతీపై రూ 23.50లకే అందిస్తున్నట్లు ఏఓ తెలిపారు. ఈ నెల 10వ తేదీ లోపు విత్తనాలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహాయకులు కె.హనుమంతరావు, గ్రామ సర్పంచ్ తెల్లగొర్ల వెంకటరావు, ఎంపీటీసీ ఎం. దానియేలు, కె.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

18న రేణుకాంబ, గంగమ్మతల్లి ప్రతిష్ట

నాదెండ్ల: గణపవరం గ్రామంలో కెల్లంపల్లి వారి ఇలవేల్పు అయిన రేణుకాంబ, గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం ఈ నెల 16, 17, 18 తేదిల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు రూ.7.5 లక్షల వ్యయంతో నిర్మించిన ఆలయంలో 16వ తేది నుంచి మూడు రోజుల పాటూ ప్రత్తిపాడుకు చెందిన ఆదిత్య పూజారి బృందం ఆధ్వర్యంలో యాగశాలలో శాంతి హోమాలు నిర్వహించనున్నారు. అదేరోజు అమ్మవార్లను గంగా జలాభిషేకం, 17న అభిషేకాలు, గ్రామోత్సవం, 18న ప్రతిష్ఠ, అన్నదాన కార్యక్రమం జరగనుంది. కార్యక్రమాలను మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందర రావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కెల్లంపల్లి అచ్చయ్య పర్యవేక్షిస్తున్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

శావల్యాపురం: జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ పథకంలో భాగంగా స్వయం సంఘూల్లోని మహిళ సభ్యులు అభ్యున్నతికి దోహదపడుతుందని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో రెండవ రోజు శిక్షణా తరగతుల్లో ఎంపీడీవో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వయం సహాయక సంఘూల్లోని మహిళా సభ్యులు సామాజిక,ఆర్థికంగా,కుటుంబ పరమైనవాటిలో భాగస్వామ్యం చేసి వాటిలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేలా శిక్షణా తరగతులు దోహదపడతాయని అన్నారు.

ఖో-ఖో పోటీలకు శంకర భారతీపురం విద్యార్థినులు



నరసరావుపేట రూరల్: ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-18 జూనియర్ ఖో-ఖో ఎంపిక పోటీలలో లింగంగుంట్ల శంకరభారతీపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు ఎంపికై నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.పార్వతి శుక్రవారం తెలిపారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఎంపిక పోటీలలో పాఠశాల విద్యార్థినులు సి.హెచ్.సౌజన్య, టి.లక్ష్మీ ప్రసూన చంద్రిక, డి.రంగ మహాలక్ష్మీలు ఎంపికైనట్టు తెలిపారు. ఈనెల 20, 21, 22 తేదీలలో చిత్తూరు జిల్లా మాదమరిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలలో ఎంపికైన విద్యార్థులు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. అలాగే నంద్యాల జిల్లా మహానందిలో నిర్వహించిన 8వ ఏపీ సబ్‌జూనియర్ రాష్ట్ర స్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీలలో జిల్లా జట్టుకు మూడవ స్థానం లభించినట్టు తెలిపారు. పాఠశాల విద్యార్థిని సి.హెచ్.వర్షిత జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటినట్టు వివరించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి.ఝాన్సీరాణి, పి.తిరుపతి రావు, ఎస్‌కె.ఫాతిమా, ఉపాధ్యాయులు టి.సుబ్బారావు, ఎస్‌కె.కరీముల్లా, పి.సుబ్బరావులు విద్యార్థినులను అభినందించారు.

దేవీ శరన్నవరాత్రులకు ముస్తాబైన ఆలయాలు

నాదెండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 15 నుంచి దేవీశరన్నవ రాత్రులు ప్రారంభం కానున్నా యి. ఈ నేపథ్యంలో పలు దేవాలయాలు ముస్తాబయ్యాయి. తొమ్మిది రోజులపా టు నవరాత్రులు నిర్వహించనున్నారు. సాతులూరులోని గంగా పార్వతీ సమేత సోమేశ్వరాలయం, తూర్పు బజారులోని ఆర్యవైశ్య వీధిలో రుక్మిణి సత్యభా మ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయం , కాటి అంకమ్మ, తేనె అంకమ్మ ఆలయం, విఘ్నేశ్వరాలయంలో దేవీ శరన్నవరాత్రులకు ఏర్పాట్లు చేస్తున్నారు. గణపవరంలోని కోదండ రామాలయం, శివాలయం, నాదెండ్లలోని శివాలయం, కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉత్సవాలకు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు.